## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే ఏడిఎఫ్‌లో పని చేస్తున్న బుల్కాపురం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లయ్య (56) శనివారం నాడు వైకుంఠ ఏకాదశి కావడంతో చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయానికి తన ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి శంకర్‌పల్లికి వస్తుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మహీంద్రా ఎక్స్‌యువి వాహనం అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఢీకొట్టింది. దీంతో మల్లయ్యకు గాయాలు అయ్యాయి. మల్లయ్యను ఢీకొట్టిన తర్వాత ముందుకు వెళుతున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఆ తర్వాత ఫోర్డ్ ఫియస్టా కారును ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి కూడా గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం అందరిని ఆసుపత్రికి తరలించారు. ఎర్రోళ్ల మల్లయ్య కొడుకు సుధాకర్ నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు.

## గురుస్వామి త్వరగా కోలుకోవాలి

### సతీష్ నాయర్‌ను పరామర్శించిన వీర్లపల్లి



గురుస్వామి సతీష్ నాయర్‌ను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ డిసెంబరు24, ప్రభాతవార్త :** ప్రతినిత్యం అయ్యప్ప సేవలో ఆధ్యాత్మికతను పెంపొందించి ,భగవంతునికి భక్తునికి అనుసంధానకర్తగా వ్యవహరిస్తూ, అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తు న్న గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి భగవంతుని ఆశీస్సు లతో త్వరగా కోలుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శం కర్ ఆకాంక్షించారు. గత కొన్నేళ్లుగా తీవ్ర అస్వస్థత గురై హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను ఎమ్మెల్యే ఆసు పత్రికి వెళ్లి సతీష్ నాయర్‌ను పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న అక్కడి వైద్యులను గురుస్వామి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశా రు. సతీష్ నాయర్ గురుస్వామి ఆరోగ్య విషయంలో అభిమా ను లు, అయ్యప్ప స్వాములు, భక్తులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అక్కడ వైద్యులు భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నందిగామ ఎంపిటిసి-3 దేపల్లే కుమార స్వామి గౌడ్, పలువురు ఉన్నారు.

## అమ్మోరు తల్లి అందరిని చల్లంగా చూడాలి

### పోచమ్మ తల్లి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పోచమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

**నందిగామ డిసెంబరు24, ప్రభాతవార్త :** నందిగామ మండలం బండోనిగూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య ఆదివారం నిర్వహించిన పోచమ్మ తల్లి పూజ కార్యక్రమాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మోరు తల్లికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమ్మోరు తల్లి కరుణ, కృపా, కటాక్షంతో ప్రజలందరికి మేలు జరగాలని కోరుకున్నారు. అంతకుముందు ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళుతున్న కాంగ్రెస్ నేత పసుల బుచ్చయ్య కుమారుడు హరికాంత్‌కు ఎమ్మెల్యే బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి దీవించి పంపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, శ్రీకాంత్ ,పాండు, చిర్రా నర్సింలు, అంజన్ కుమార్ గౌడ్, రాజశేఖర్, బండ శ్రీశైలం, చిర్ర నర్సింలు, చాకలి నరసింహులు, మాణిక్యం, పిట్టల రాములు, బొమ్మగల లింగం, రాము, ఏకుల అంజయ్య, ఏపూరి ఆనందం, వెంకటాచారి, తడకల జంగయ్య, కుందారం వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో విద్యాభ్యాసం అందరికి ఆదర్శం కావాలి

### హరికాంత్‌ను దీవించిన ట్రబుల్ షూటర్స్



అమెరికా వెళ్తున్న హరికాంత్‌ను దీవిస్తున్న కాంగ్రెస్ నేతలు, ట్రబుల్ షూటర్స్ ,ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి

**నందిగామ డిసెంబరు24, ప్రభాతవార్త :** బాగా చదవాలి... ఉన్నతుడిగా ఎదగాలి..విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, కన్నవారికి ,పుట్టి పెరిగిన ఊరుకు మంచిపేరు తేవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు సూచించారు. ఆదివారం నందిగామ మండలం బండోనిగూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య కుమారుడు హరికాంత్ అమెరికా వెళ్తున్న శుభసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు వారు హాజరై హరికాంత్‌ను దీవించారు. ఈ సందర్భంగా వారు హరికాంత్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పి శుభాకాంక్షలు తెలిపారు. మీ విదేశీయాత్రలో మీ విద్యాభ్యాసం అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసుకుని ఉన్నతుడిగా ఎదిగి, స్వదేశానికి క్షేమంగా తిరిగి రావాలని వారు కోరుకున్నారు పసుల లలిత, పసుల శ్రీకాంత్, పలువురు రాజకీయ ప్రముఖులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పెద్దేముల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** బాధిత కుటుంబానికి పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన తలారి సం తోషమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ద్యావరి విష్ణు వర్ధన్‌రెడ్డి యు వసేన సభ్యుల ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సం దర్భంగా ద్యావరి విష్ణు అన్న యువసేన సభ్యులు పరి యాద రవికిరణ్, మేకల రాములు, అనిల్ తదితరులు మాట్లాడుతూ మా నవసేవే మాధవ సేవ అనే పదానికి ద్యావరి విష్ణు నిర్వచనం అన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం



దస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తదితరులు



క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్

# ఏసుక్రీస్తు మార్గంలో అందరు నడవాలి

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు భోదించిన సనామర్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. క్రిస్మస్ పండగ పురస్కరించుకోని పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం కానుకగా బట్టల పంపిణీ కార్యక్రమన్ని మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ భావాన్ని, సేవా తాత్పరతను, క్షమా గుణాన్ని బోధించి క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. క్రైస్తవులందరికి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మహిపాల్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌లు కప్పరి స్రవంతి, కొత్త హార్థిక గౌడ్, కౌన్సిలర్లు బర్ల మంగ, అకుల మమత, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, తహసీల్దార్ అన్వర్, కాంగ్రెస్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ), కొత్తకుర్మ మంగమ్మ, క్రిస్టియన్ నాయకులు, ప్రజాప్రతినధులు పాల్గొన్నారు.

### కీసరలో..

**కీసర, డిసెంబరు24, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిదిలోని 5వ వార్డులో కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ క్రైస్తవ సోదరీ సోదరులకు క్రిస్టస్ కానుకలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ అన్ని మతాల వారిని సమానంగా గౌరవించినప్పుడే మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు. క్రిస్టస్ పండుగను ప్రజలు సుఖశాంతులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న దుస్తులను ప్రతి పేదింటి వాళ్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### బషీరాబాద్‌లో..

**బషీరాబాద్, డిసెంబరు24, ప్రభాతవార్త :** క్రిస్మస్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు పండగ గిప్టులు సరఫరా చేసింది. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని కోర్విచెడ్, దామర్చెడ్, అల్లాపూర్, నావల్గా, కశీంపూర్, ఎక్మాయి గ్రామాల పాస్టర్‌లకు ఆదివారం బషీరాబాద్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ కానుకలను ఆర్ఐ రాకేష్ అందజేశారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల క్రిస్టియన్ సంఘం అధ్యక్షుడు ఎం. సైమన్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, జగన్నాథం, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో క్రిస్మస్ వేడుకలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ శంకర్‌పల్లి మోకిలలో ఇటీవల 17 డిగ్రీస్ నార్త్ అనే ఎక్స్‌క్లూజివ్ క్లబ్‌ను ఏర్పాటు చేసింది. ప్రతి ఏడాది డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను ప్రపంచమంతా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ క్లబ్ ఆధ్వర్యంలో ముందుగానే డిసెంబర్ 23న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లైవ్ కన్సర్ట్‌తో క్రిస్మస్ వేడుకలను ఆతిథ్యం ఇవ్వడం ద్వారా నగరంలో హాలిడేస్ సెలబ్రేషన్స్‌కు కొత్త వేదికను ఏర్పాటు చేసింది 17 డిగ్రీస్ నార్త్ క్లబ్. ఈ వేడుకల సందర్భంగా 17 డిగ్రీస్ నార్త్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ క్లబ్ కేవలం మరో రొటీన్ క్లబ్ కాదని, కొత్త జీవన విధానానికి నాంది అని అన్నారు.



పీఎం మోడీతో సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలే ప్రచార కార్యకర్తలు కావాలి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24, ప్రభాత వార్త:** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యసాధనలో ప్రజలే ప్రచార కార్యకర్తలు కావాలని ఎంపీపీ రాష్ట్ర బీజేపీ నాయకుడు వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారం, చౌదరి గూడ గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప సభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్ల ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన పథకాల స్టాళ్లను సందర్శించారు. వివక్షతకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకానికి వందమంది దరఖాస్తుదారులు ఉంటే వందమందికి పథకం వర్తింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, ఎంపీటీసీ బాస్కర్ రెడ్డి, కె. శోభారాణి, ఉప సర్పంచ్ చెట్టుపల్లి గీత, నాయకులు సుధాకర్, శేఖర్ రెడ్డి, ఎంపీవో నందకిషోర్, వ్యవసాయ అధికారి బాసీత్, బీజేపీ నాయకులు బస్వరాజు గౌడ్, ప్రభంజన్ గౌడ్, రాములు, దామోదర్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవి అక్కి నరసింహాగౌడ్‌కు ఘనసన్మానం




కవి అక్కి నరసింహాగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** కరీంనగర్‌లో ఉదసీహితీ గోదావరి సాహిత్య సంస్థచే జరుపబడిన నేటి కవితా ఆత్మీయ సమ్మేళన ంలో కవి అక్కి నర్సింలుగౌడ్‌కు ఘనసన్మానం కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కవి నరసింహగౌడ్ ఆదివారం కరీంనగర్‌లో ఉదసాహితీ గోదావరి సాహిత్య వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో కవి అక్కి నరసింహగౌడ్‌కు కవితా విభూషణ అవార్డు సంస్థ అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి సంస్థ అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య తదితర కవులచే ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇలాంటి మహోత్తమైన కవి సమ్మేళనంలో తనకంటూ ఒక ప్రత్యేకత గౌరవ ం ఇచ్చి నాకు గుర్తింపు ఇచ్చినందుకు సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తూర్‌లో ఘనంగా గంప జాతర సంబరాలు



గంప జాతరలో పాల్గొన్న ప్రజలు

**కొత్తూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గంప జాతర సందర్భంగా ఆదివారం ప్రజలు వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ఉదయం నుంచే వనభోజనాలకు అవసరమైన సరుకులతో తమతమ పొలాలకు, పచ్చని చెట్ల వద్దకు కుటుంబ సమేతంగా వెళ్లి అక్కడే వంటలు వండుకుని ఘనంగా సామూహిక వనభోజన సంబరాలు నిర్వహించుకున్నారు. అక్కడే వారు పలు రకాల ఆహార పదార్ధాలను వండి సిద్ధం చేసి తమతమ కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగు వారు, స్నేహితులతో కలిసి వన భోజనాలు చేశారు. పిల ్లలు పెద్దలను తేడా లేకుండా అందరూ కలిసి వివిధ రకాల ఆటలు ఆడుతూ రోజంతా ఆహ్లాదంగా గడిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 24, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం ఎస్ఐ మైబెల్లి తెలిపిన కథనం ప్రకారం... మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల బాలకిషన్ (42) పోల్ట్రి ఫాంలో విద్యుత్ సమస్య ఉండటంతో దానిని సరి చేస్తున్న సమ యంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అబ్దుల్లాపూర్మెట్‌లోని మహానియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెంది నట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని భార్య గుండ్ల దనమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసా రు. కేసు దర్యాప్తులో ఉంది.

## చర్చీలు ముస్తాబు

**షాబాద్, డిసెంబర్ 24, ప్రభాత వార్త :** షాబాద్ మండలం లోని మరియాపురం, కేశవగూడ, భువనగిరిపల్లి, మద్దూర్, రేగడిదోస్వాడ తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలకు చర్చీలు విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.



క్రిస్మస్ వేడుకలకు అందంగా ముస్తాబైన చర్చి



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ క్షేత్ర ప్రచారక్ భరత్ జీ

## శక్తివంతమైన ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారత్

### ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ జీ

**కీసర, డిసెంబరు24, ప్రభాతవార్త:** ప్రపంచ భారత దేశం వైపు చూస్తుందని ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ క్షేత్ర ప్రచారక్ భరత్ జీ అన్నారు. ఆదివారం రాంపల్లిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మల్కాజిగిరి భాగ్ మహా సాంఘిక్ నిర్వహించారు. మల్కాజిగిరి భాగ్ పరిధిలోని 80 బస్తీలు, 12 గ్రామాల నుంచి వేలాది మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భరత్ జీ మాట్లాడుతూ భారతదేశం శక్తివంతమైన ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ శాఖ భారతమాత ఆరాధన అని చెప్పారు. శక్తివంతమైన సమాజం కోసం సంఘ శాఖను పటిష్టం చేయాలన్నారు. శాఖ ద్వారా రాష్ట్రీయ భవన పెంపొంది నిస్వార్ధంగా సమాజం కోసం పనిచేసే లక్షణం అలవడుతుందని పేర్కొన్నారు. నేడు దేశ వ్యాపనతంగా 1,15,000 శాఖలు నడుస్తున్నాయని భరత్ తెలిపారు. 2025 ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవం నాటికి భారతదేశాన్ని విశ్వగురు స్థానానికి చేర్చేందుకు శక్తివంతన లేకుండా ప్రయత్నం చేసి జీవితాలను సార్ధకం చేసుకోవాలని స్వయం సేవకులకు పిలుపునిచ్చారు. అయోధ్య ప్రపంచానికి ఆధ్మాత్మిక రాజదానిగా గుర్తింపు పొంతుతుందని పేర్కొన్నారు. జనవరి 22 వేల అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రామ అక్షింతలను దేశ వ్యాప్తంగా 25 వేల కోట్ల కుటుంబాలకు చేర్చాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించిందని తెలిపారు. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో బాధ్యతగా ప్రతి ఇంటికి అక్షింతలు చేర్చాలన్నారు. 22వ దేశ వాప్తంగా ఆలయాల్లో శ్రీ రామ నామ సంకీర్తనలు నిర్వహించడం ద్వారా ఆధ్మాత్మిక శక్తి ప్రపంచానికి అందించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు సాయంత్రం ఇంటింటా దీపాలు వెలిగించి ఈ ఏడాది రెండో దీపావళి వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సంభాగ్ సంఘ చాలక్ గంజం క్రిష్ణ ప్రసాద్, మల్కాజిగిరి భాగ్ సంఘ చాలక్ నాగమోహన్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేతలకు బహుమతులు, ట్రోఫి అందజేసిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 సదస్సు విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ నల్ల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశం నలుములాల నుండి విచ్చేసిన ఆయా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల మైనింగ్ గనుల శాఖ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిశోధనలు చేశారని అన్నారు. దాదాపు 120 గంటల పాటు నిర్విరామంగా జరిపిన పరిశోధనలో కనిపెట్టిన ఆవిష్కరణలు, నమునాలు ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. 26 టీం బృందాలకు చెందిన 156 మంది ఐదు గ్రూపులుగా విడిపోయి మైనింగ్ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపారని అన్నారు. అత్యుత్తమ పరిష్కర మార్గాలు చూపిన ఒక్కొక్కరి లక్షా రూపాయల నగదుతో పాటు సర్టిఫికేట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ కళాశాలలో జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జరగడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ వెంట్‌లో విజేతలైన పంజాబ్‌కు చెందిన థాపర్ యూనివర్శిటీ, ఎంఎల్ఆర్ఐటీ హైదరాబాద్, ఆర్ఎంకే చైన్నైలకు సంయుక్త విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులతో పాటు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేశా మని అన్నారు. కళాశాల చైర్‌పర్సన్ కేతిరెడ్డి సంధ్యావళి, డైరక్టర్ దివ్యనల్ల, ఎన్ఎంఆర్ఎఫ్ఎస్ డైరక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపల్ ఎంఎన్‌వి. రమేశ్, కళాశాల కో ఆర్డినేటర్ రాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో మొదటిరోజు ఆర్షవేదాంత జ్ఞాన మహాసభలకు హాజరైన స్వాములు

## వైభవంగా ప్రారంభమైన అర్ష వేదాంత జ్ఞాన మహాసభలు

**ఆమనగల్లు, డిసెంబర్24, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో ఆదివారం మూడు రోజుల పాటు జరిగే అర్ష వేదాంత జ్ఞాన మహాసభలు వైభవంగా మొదలయ్యాయి. సద్గురు శ్రీ నిత్య-శుద్ధానంద స్వామి క్షేత్రం, శ్రీరామదూతాశ్రమం ప్రారంభోత్సవం పురస్కరించుకుని మహాసభలు ఏర్పాటు చేశారు. డిసెంబర్ 24 నుండి 26వ వరకు జరిగే సభలలో వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాగా మొదటిరోజు గోపూజ, ఆశ్రమ ప్రవేశం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, వాస్తుపూజ, వాస్తు హోమం కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ పరావిద్యానందగిరి ఓంకార పతాక ఆవిష్కరణ చేశారు. శివానందస్వామి, లక్ష్మాణానందగిరిస్వామి, శ్రీరామకృష్ణానందగిరిస్వామి, మహర్షి మలయాళస్వామి, వీరానందస్వామిలు విచ్చేసి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. విష్ణుసహనామ మహాయజ్ఞం, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మహాసభలకు మొదటిరోజు వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎంపీపీ తల్లోజు లలితమ్మవెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, నటరాజ్ యాదయ్య గుప్త, మెండేటి చంద్రశేఖర్‌గుప్త, శ్రీనుగుప్త, బికుమాండ్ల నర్సింహ్మగుప్త, రేగట్టి కౌసల్య, రేగట్టి శ్రీను సహారా తదితరులు పాల్గొన్నారు.

## నేడు నందివనపర్తిలో క్రిస్మస్ వేడుకలు

**యాచారం డిసెంబరు24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందవనపర్తి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చనున్నట్లు పాస్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు హాజరై అవుతారని ప్రత్యేక ప్రార్థనల అనంతరం విచ్చేసిన వారికి విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధిఖ సంఖ్యలో గ్రామస్థులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## శ్రీరాముని అక్షంతలు ఊరేగింపు



తుమ్మలపల్లిలో అక్షింతలు ఊగేగింపులో పాల్గొన్న భక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 24, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో రామజన్మభూమి అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఊరెంగింపు నిర్వహించారు. ఈ సం దర్భంగా గ్రామంలోని ఆయా వీదలగుంట బజనలు చేసుకుంటు. కీర్తనలు పాడుకుంటు ఊరెగింపు నిర్వహించారు. భక్తిశ్రద్దలతో నిర్వహించిన ఊరెగింపుతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మేడ్చల్, డిసెంబర్ 24. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పూర్వ విద్యార్థి, మున్సిపల్ కౌన్సిలర్ పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వయించారు. ఈ సందర్భంగా వారు ఆత్మీయంగా కలుసుకుని, ఒకరికొకరు ఆత్మీయ ఆలింగణం చేసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అహింసా, ధ్యానం, సేవ, సత్యంపై పిఎస్ఎస్ఎం నిలబడింది

**కడ్తాల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** అహింస, ధ్యానం, సేవ, సత్యం అనే వాటిపై పిఎస్ఎస్ఎం నిలబడిందని పత్రీజీ కూతురు, పిఎస్ఎస్ఎం ఫౌండర్ పరిమళ పత్రీ అన్నారు. ఎలాంటి పెద్ద పెద్ద డిగ్రీలు లేకుండా ఒక సామాన్యుడిలా పత్రీజీ తన సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని కొనియాడారు. ప్రపంచ శాంతికై మహేశ్వరా మహా పిరమిడ్ వద్ద నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలను ఆదివారం నాలుగవ రోజు వైభవంగా నిర్వహించారు. ప్రపంచం నలుమూలల నుంచి పిరమిడ్‌కు చేరుకున్న ధ్యానులు పత్రీజీ శక్తిస్థల్‌ను సందర్శించి ధ్యానంతో ఘనంగా పత్రిజీకి నివాళులర్పించారు. డిసెంబర్ 24ను గ్లోబల్ డే సందర్భంగా విదేశాల నుంచి విచ్చేసిన ధ్యానుల సందేశాలతోపాటు పత్రీజీ విడియోల ద్వారా ఆధ్యాత్మిక సందేశాలను వినిపించారు. ఈ సందర్భంగా పరిమళ పత్రీ మాట్లాడుతూ అందరి లక్ష్యం, ధ్యాన శాకాహార, అహింసా, పిరమిడ్ జగత్ అన్నారు. ఎంతో మంది చదువులేని వారు సైతం అద్భుతంగా ధ్యాన ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఇది ఎంతో గొప్ప విషయం అన్నారు. పరిణిత పత్రీ మాట్లాడుతూ ధ్యానాన్ని శాకాహారాన్ని ప్రపంచ వ్యాప్తంగా పత్రీజీ ధైర్యంగా ప్రచారం చేశారని అన్నారు. అతి సులువైన ధ్యాన పద్ధతి అనాపానసతిని అందించారని అన్నారు. ఆత్మ జ్ఞానంతోనే కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం వెల్లివిరుస్తుందని అన్నారు. పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ (పిఎంసి) ద్వారా ఎంతో మంది ధ్యానంలోకి వస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా హాజరైన విదేశీయురాలు జెన్నిఫర్, ఏమీలు తమ ధ్యాన అనుభవాలు వివరించారు.

అన్నదాన కార్యక్రమాలకు చేవెళ్ల నియోజకవర్గం రామన్నగూడెం సర్పంచ్ శంకర్ రూ. 2 లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ధ్యాన గురువు స్వర్ణమాల పత్రీ, పిఎంసి ఎండి బాలకృష్ణ, డైరెక్టర్లు నవకాంత్, ఆనంద్, దామోదర్‌రెడ్డి, మారం శివప్రసాద్, హనుమంత రాజు, సాంబశివరావు, శ్రీరాంగోపాల్, రాంబాబు, లక్ష్మి, మాధవి, పిరమిడ్ మాస్టర్స్ పాల్గొన్నారు.

